


గురువారం 1 అక్టోబర్ 2026 పేజీలు : 8

## కాకా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు కృషి

ఆదిలాబాద్ ప్రాంతానికి 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



# సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై నిర్ణీత వ్యవధిలో సమీక్షలు




ప్రమోషన్లు, నియామకాల్లో పూర్తి పారదర్శకత పాటిస్తాం

సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

## రైల్వే లైన్ మళ్లింపు పై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన



## ఆహార భద్రత

# చట్టం అమలుపై కఠిన పర్యవేక్షణ

అర్హులందరికీ రేషన్, పౌష్టి కాహారం అందేలా చర్యలు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన

డీజేలు, అనుమతి లేని డ్రోన్ల వినియోగంపైనా నిషేధం..

ధర్నాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అధిక శబ్దంతో డీజేలు వినియోగించడం, అనుమతి లేకుండా డ్రోన్లు ఎగురవేయడం, అలాగే ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు

# కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

బెజ్జూర్ 30 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి ): కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జన ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచులు దుర్గం సరోజ, సండే పద్మలతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.మహిళలు ఇంటి వద్దనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని, కుటుంబానికి ఆసరాగా నిలవవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాకీర్ హుస్సేన్, రామడుగుల రమేష్, చిలుముల



స్వప్న ప్రభాకర్ పలువురు అమీరుద్దీన్, నరేందర్ గౌడ్. సెండె శంకర్. తెలంగాణ జావిద్.సంజీవ్. సాయి. శ్రీకాంత్. అరుణ్. తిరుపతి.శ్రీశైలం. క్రాంతి, విజయ్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

డీజేలు, అనుమతి లేని డ్రోన్ల వినియోగంపైనా నిషేధం..
ధర్నాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అధిక శబ్దంతో డీజేలు వినియోగించడం, అనుమతి లేకుండా డ్రోన్లు ఎగురవేయడం, అలాగే ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించడంపై నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు . బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని కమిషనర్ తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 1.అక్టోబర్ 2026 నుంచి 1,నవంబర్ 2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో డీజే ధ్వనుల వినియోగంపై ఉన్న నిషేధాజ్ఞలను కూడా పొడిగించినట్లు అంబర్ కిషోర్ ఝా తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే ధ్వనుల వినియోగంపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల్లో ప్రజలను సమీకరించేందుకు డీజేలను వినియోగిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. మైక్ సెట్ వినియోగానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. డీజే ధ్వనులకు సంబంధించిన నిషేధాజ్ఞలు కూడా 1.అక్టోబర్ 2026 నుంచి 1,నవంబర్ 2026 వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్--1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా డ్రోన్లను వినియోగించే వారిపైనా నిబంధనల ప్రకారం



చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్--2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఎ ) నుంచి ( ఎఫ్ ), సెక్షన్ 22(2)(ఎ ), (బి ), సెక్షన్ 22(3), సిటీ పోలీస్ యాక్ట్--1348 నంబర్ ×ఆ ఫసలీ, పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని కమిషనర్ తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2026 ఉదయం 6 గంటల నుంచి 01-11-2026 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయన్నారు. ఈ కాలంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని కమిషనర్ స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా సంబంధిత పోలీస్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. బంద్ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, ఒత్తిడి చేయడం లేదా బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డీజే ధ్వనుల వినియోగం, అనుమతి లేని డ్రోన్ల వినియోగం, నిషేధాజ్ఞలను ఉల్లంఘించి కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అంబర్ కిషోర్ ఝా కోరారు.

## ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సమావేశం...



బెజ్జూర్30 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): మండలంలోని ఆర్ఎంపి పిఎంపి భవనంలో మండల అధ్యక్షుడు రాజలింగు ఆధ్వర్యంలో బుధవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్ఎంపి మరియు పిఎంపీలకు శిక్షణ ఇచ్చే దిశగా ఉన్నది కాబట్టి మిత్రులు తమ పరిధిలోనే ప్రథమ చికిత్స నిర్వహిస్తూ పరిధికి మించి చికిత్స చేయకుండా ఉంటే త్వరలో అందరికీ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు జాడి దిలీప్ మాట్లాడుతూ మీయొక్క అనుభవాల సర్టిఫికెట్లు బయోడేటాలను ఇచ్చినచో గవర్నమెంట్ కు అందజేసి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్పేట్, చింతలమానేపల్లి, అధ్యక్షులు వీరాచారి, చౌదరి హరి మరియు జిల్లా కోశాధికారి సదానందం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, గౌరవాధ్యక్షులు భాస్కర్, మండలా ఆర్ఎంపి పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

## కాకా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు కృషి

ఆదిలాబాద్ ప్రాంతానికి 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):
న్యూఢిల్లీ: ఉత్తర తెలంగాణ, ఆదిలాబాద్ ప్రాంతాల్లో సాగునీటి కొరతను తీర్చాలన్న దివంగత కాకా వెంకటస్వామి ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. కాకా వెంకటస్వామి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్ ప్రాంతాలకు సాగునీరు అందించాలని కలలు కన్నారని ఎంపీ పేర్కొన్నారు. సుమారు 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలన్నది కాకా వెంకటస్వామి ఆశయమని తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి కలసి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు ఎంపీ వివరించారు .ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్రకు సంబంధించిన కొన్ని అంశాలు, అనుమతులు మరియు ఇతర సాంకేతిక సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు

## బీజేపీకి చెందిన యూత్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంతెన జగన్మోహన్‌రావు నివాసంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో దొడ్ల శ్రీకాంత్, కర్రే ప్రశాంత్, దొడ్ల సాయిరాజు, చాకినాల కృష్ణ, మారం శ్రీనివాస్, బొద్దున రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మంతెన జగన్మోహన్‌రావుతో కలిసి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ నాయకులు, యువజన సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యం అందలేదని తల్లిని వీల్‌చైర్‌పై ఎమ్మెల్యే ఇంటికి తీసుకెళ్లిన కుమారుడు





మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో తన తల్లికి వైద్యం అందించడం లేదని ఆరోపిస్తూ ఓ కుమారుడు తీవ్ర ఆవేదనకు గురై, తల్లిని వీల్‌చైర్‌పై కూర్చోబెట్టుకుని ఆస్పత్రి నుంచి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నివాసానికి తీసుకెళ్లిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మందమర్రి మండలం పులిమడుగుకు చెందిన భూక్యా బుజ్జి (55) కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. మంగళవారం అర్ధరాత్రి ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుమారుడు భూక్యా రాజ్‌కుమార్ మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అయితే అర్ధరాత్రి కావడంతో ఆస్పత్రి సిబ్బంది తన తల్లిని పట్టించుకోలేదని, చికిత్స చేయాలని, బెడ్ ఇవ్వాలని పలుమార్లు కోరినా స్పందించలేదని రాజ్‌కుమార్ ఆరోపించాడు. అంతేకాకుండా ఆస్పత్రి సిబ్బంది తనపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన రాజ్‌కుమార్ తన తల్లిని అదే వీల్‌చైర్‌పై కూర్చో బెట్టుకుని ప్రభుత్వ ఆస్పత్రి నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసానికి రాత్రి సమయంలో తీసుకెళ్లాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవో శ్రీధర్ ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. తగిన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చి, బుజ్జిని తిరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## శని, ఆదివారాల్లో ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రికెట్ పోటీలు



మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నవంబర్ 3, 4 తేదీల్లో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ప్రగతి స్టేడియంలో నిర్వహించనున్న ఈ పోటీల్లో నాలుగు గ్రూపులు తలపడనున్నాయి. ఆర్కే-7 (ఆర్కే-7, ఆర్కే-ఎన్‌టీ), ఎస్ఆర్‌పీ (ఎస్ఆర్‌పీ-1, ఎస్ఆర్‌పీ-3/3ఏ), ఆర్కే-5 (ఆర్కే-5, ఐకే ఓసీ/ఐఏ)తో పాటు అదర్స్ గ్రూప్ జట్లు పోటీపడనున్నాయి. పోటీలు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో క్రీడాకారులు సకాలంలో ప్రగతి స్టేడియానికి చేరుకోవాలని జీఎం సూచించారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని జి. ఎం కోరారు.

## శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది - ఎస్సై ఉదయ్ కిరణ్

**విద్యార్థులకు సైన్స్ మ్యాజిక్ షో తో మూఢనమ్మకాలపై అవగాహన**



జన్నారం, సెప్టెంబర్30(ప్రజాజ్యోతి) శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది" అని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్, సాంఘిక సమానత్వ సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా డీసీపీ భాస్కర్ ఆదేశాల మేరకు బుధవారం జన్నారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాఘవేంద్ర, కరిమల జూనియర్ కళాశాలలో "వ్యక్తిత్వ వికాసం – సైన్స్ – మూఢనమ్మకాలు – డ్రగ్స్" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సై ఉదయ్ కిరణ్, ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ... శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలను నమ్మడం దురదృష్టకరమన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆర్థికంగా మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలను వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు మూఢనమ్మకాలను తొలగించేందుకు ఇటువంటి శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం ఉప్పులేటి నరేష్ విద్యార్థులకు సైన్స్ మ్యాజిక్ షోను నిర్వహించారు. ఇసుక నుండి నాణేలు తీయడం, విద్యార్థి చేతిపై కిరోసిన్ తో మంటలు లేపడం, నోట్లో మంటలు లేపడం, పచ్చి వేపాకులపై నీరు పోసి మంటలు రాకుండా చేయడం, ఇనుప చువ్వను ముక్కుకు గుచ్చుకోవడం వంటి ప్రదర్శనలతో మూఢనమ్మకాల వెనుక ఉన్న శాస్త్రీయతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, డీన్ హేమలత షిండే, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ



మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థినులకు ఫ్రెషర్స్ పార్టీని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత, వైస్ ప్రిన్సిపల్ వహీద, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థినులను ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత ప్రసంగించారు. డిగ్రీ స్థాయి నుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు, తమ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## బోనస్‌పై అక్టోబర్ 3న అపెక్స్ జేబీసీసీఐ సమావేశం




మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): కోల్ ఇండియా లిమిటెడ్ ఉద్యోగులకు 2026 సంవత్సరానికి సంబంధించిన బోనస్/పనితీరు ఆధారిత చెల్లింపు (పీఎల్ఆర్)పై కీలక సమావేశం జరగనుంది. ఈ మేరకు అక్టోబర్ 3న అపెక్స్ జేబీసీసీఐ సమావేశాన్ని నిర్వహించేందుకు కోల్ ఇండియా యాజమాన్యం నోటీసు జారీ చేసింది. కోల్ ఇండియా ప్రధాన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుంది. సమావేశానికి బీఎంఎస్, హెచ్ఎంఎస్, సీఐటీయూ, ఏఐటీయూసీ నుంచి ప్రతినిధులను ఆహ్వానించగా, ఐఎన్‌టీయూసీని ఆహ్వానించకపోవడం ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. బొగ్గు కార్మికుల బోనస్‌కు సంబంధించిన అత్యున్నత స్థాయి జేబీసీసీఐ సమావేశానికి ఐఎన్‌టీయూసీ గైర్హాజరు కావడంపై ఆ సంఘం తదుపరి వైఖరి ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా, 2025 సంవత్సరంలో బొగ్గు కార్మికులకు రూ. 1,03,000 బోనస్ చెల్లించారు. గత మూడేళ్లుగా బోనస్ మొత్తంలో సుమారు 9 శాతం మేర పెరుగుదల నమోదైన ధోరణిని పరిగణనలోకి తీసుకుంటే, ఈసారి సుమారు రూ. 1.12 లక్షల వరకు బోనస్ లభిస్తుందని కార్మికులు ఆశిస్తున్నారు. అయితే వాస్తవ బోనస్ మొత్తం అక్టోబర్ 3న జరిగే చర్చల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కోల్ ఇండియా ఉద్యోగులకు అత్యున్నత జేబీసీసీఐ సమావేశం అత్యంత కీలకంగా భావిస్తున్నారు. బోనస్ మొత్తంతో పాటు చెల్లింపునకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చలు జరగనున్నాయి. దీంతో అక్టోబర్ 3న జరిగే సమావేశంపై దేశవ్యాప్తంగా బొగ్గు కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సొంతింటి కల కోసం సీఐటీయూ కమిటీలను బలోపేతం చేస్తున్న కార్మికులు

## సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి

**మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సొంతింటి కల సాధనతో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై యువ కార్మికులు పెద్ద సంఖ్యలో యూనియన్‌లో చేరుతున్నారని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి అన్నారు. శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్‌పీ-3 గనిపై గోదారి భాగ్యరాజు ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువ కార్మికులు సీఐటీయూలో చేరగా, వారికి తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం నూతన పిట్ కార్యదర్శిగా సాయిళ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా ఆషాడం రమేష్, మైన్ ఇన్‌చార్జిగా ఇత్తినేని వెంకటేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగా మాదాసు విజయ్, దొంతుల సాయి, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జిగా చీకట్ల సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్. రాజేందర్, గుల్షన్ కుమార్, తోట విజయ్, ఏ రిలే ఇన్‌చార్జిగా వెంగళ శ్రీనివాసును నియమించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సొంతింటి కల కోసం సీఐటీయూ చేస్తున్న పోరాటాన్ని గుర్తించి యువ కార్మికులు పెద్ద సంఖ్యలో యూనియన్‌లో చేరడం అభినందనీయమన్నారు. యువ కార్మికులకు సీఐటీయూ నూటికి నూరుపాళ్లు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సింగరేణి యాజమాన్యం యువ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని




ఆరోపించారు. అర్హత ఉన్న పనుల్లో కాకుండా ఇతర పనులకు కొంతమంది యువ కార్మికులను పంపిస్తున్నారన్నారు. విద్యార్హతలు ఉన్న కార్మికులకు క్లర్క్, ఎస్‌అండ్‌పీసీ తదితర పోస్టుల్లో అవకాశాలు కల్పించేందుకు అంతర్గత నోటిఫికేషన్లు జారీ చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత 14 సంవత్సరాలుగా రిక్రూట్‌మెంట్ జరగని ఎస్‌అండ్‌పీసీ పోస్టులను కూడా యువ కార్మికులు, కార్మికురాళ్లతో భర్తీ చేయాలని కోరారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల అసమర్థత కారణంగా ఖాళీల భర్తీకి కొత్త నోటిఫికేషన్లు ఇవ్వడంలో విఫలమయ్యారని తుమ్మల రాజారెడ్డి విమర్శించారు. వేలాది మంది అర్హత కలిగిన కార్మికులు అంతర్గత నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. తమ విద్యార్హతలకు తగిన పని చేయలేక కొంతమంది కార్మికుల్లో నాగాలు పెరుగుతున్నాయని, వారిని కౌన్సిలింగ్ చేసే సమయంలో సమస్యకు అసలు కారణాలను గుర్తించి, వారి అర్హతలకు అనుగుణంగా పని కల్పించాలని సూచించారు. ప్రస్తుతం పనిచేస్తున్న యువ కార్మికుల విద్యార్హతలకు అనుగుణంగా బాధ్యతలు అప్పగిస్తే వారు తమ నైపుణ్యాలను వినియోగించి సంస్థ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తారని తుమ్మల రాజారెడ్డి తెలిపారు .

# డిపెండెంట్ ఉద్యోగాలు దానం కాదు.. సింగరేణి కార్మికుల హక్కు

**నామమాత్రంగా మెడికల్ బోర్డులు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం**

**సింగరేణి బొగ్గు నాణ్యతపై సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** డిపెండెంట్ ఉద్యోగాలు ప్రభుత్వం ఇస్తున్న దానం, ధర్మం కాదని, అవి సింగరేణి కార్మికుల హక్కు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలను తగ్గిస్తూ సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. బంజారాహిల్స్‌లో హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికులకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేశారని అన్నారు. హెచ్ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సింగరేణి బాయ్‌కాట్ కార్యక్రమం నిర్వహించి, మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోతే నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించిన తర్వాత నామమాత్రంగా బోర్డులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రెండు నెలలుగా నిర్వహిస్తున్న మెడికల్ బోర్డుల్లో కేవలం 12.5 శాతం మంది కార్మికులను మాత్రమే అన్‌ఫిట్‌గా ప్రకటించి, మిగతా వారిని డ్యూటీ ఫిట్‌గా పేర్కొంటూ తిప్పి పంపుతున్నారని తెలిపారు. ఇలా డ్యూటీకి పంపుతున్న వారిలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న కార్మికులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న సింగరేణి కార్మికులందరినీ అన్‌ఫిట్‌గా ప్రకటించి, వారి వారసులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



**సింగరేణిలో జీ-9 కంటే మెరుగైన బొగ్గు ఉంది**

సింగరేణి బొగ్గు నాణ్యతపై ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆరోపించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు జీ-9, ఇతర థర్మల్ పవర్ ప్లాంట్లకు జీ-11 బొగ్గు అవసరమని, సింగరేణిలో ఆ నాణ్యత బొగ్గు అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని సీఎం చెబుతున్నారన్నారు. సింగరేణిలో జీ-3 నుంచి జీ-8 వరకు మెరుగైన గ్రేడ్ బొగ్గు కూడా అందుబాటులో ఉందని అన్నారు. సింగరేణిలోని జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, మణుగూరు ఓసీ-2 ఎక్స్‌టెన్షన్, కేసీహెచ్‌పీ, కేసీహెచ్‌పీ లైన్-1, రామగుండం 11 ఇంక్లైన్, భూపాలపల్లి ఏరియాలోని కాకతీయ ఓసీపీ-2, ఓసీపీ-3, మందమర్రి ఏరియాలోని కాసిపేట-2, ఆర్‌కేపీ సీహెచ్‌పీ, శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-6, ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌లో జీ-9 బొగ్గు అందుబాటులో ఉందని తెలిపారు. సింగరేణికి ప్రభుత్వం బాకీ ఉన్న రూ.54 వేల కోట్లను ఎగ్గొట్టేందుకే ఇక్కడి బొగ్గు నాణ్యత లేదనే ప్రచారం చేస్తున్నారని కవిత ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవడం ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చాలనే ఉద్దేశం ఈ చర్యల వెనుక ఉందని విమర్శించారు. కొన్ని కార్పొరేట్ సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి సింగరేణిని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. సంస్థలో శాశ్వత ఉద్యోగాలను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న జీ-9 బొగ్గును కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు అధిక ధరకు విక్రయిస్తున్న ప్రభుత్వం, తెలంగాణలోని పవర్ ప్లాంట్లకు మాత్రం సరఫరా చేయడం లేదని అన్నారు. సింగరేణిపై ప్రభుత్వం చేస్తున్న చర్యలను తెలంగాణ రక్షణ సేన ప్రజలకు వివరిస్తుందని, ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునేందుకు పోరాడుతుందని కవిత తెలిపారు.

# పదవీ విరమణ సహజం..

**ఉద్యోగ కాలంలో సంస్థ అభివృద్ధికి అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి**



**మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం పనిచేసిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, ఉద్యోగ విరమణ అనంతరం అందిన మొత్తాన్ని భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పొదుపుగా వినియోగించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. ఉద్యోగ కాలంలో సంస్థ అభివృద్ధికి అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని వక్తలు అన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఓపెన్‌కాస్ట్ గనికి చెందిన హెడ్ ఓవర్‌మెన్ బియ్యాల రవీందర్ బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా గని వద్ద ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు. సుమారు 40 సంవత్సరాలపాటు సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన బియ్యాల రవీందర్‌ను ఈ సందర్భంగా సహచర ఉద్యోగులు, అధికారులు అభినందించారు. సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందడం ఒక మైలురాయిగా పేర్కొంటూ, ఇకపై కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, అందుబాటులో ఉన్న సమయాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా గడపాలని సూచించారు. పదవీ విరమణ సందర్భంగా లభించే ఆర్థిక ప్రయోజనాలను విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, భవిష్యత్ అవసరాలు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బియ్యాల జలజ రవీందర్ దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్ సేవలను గుర్తుచేసుకుంటూ సహచరులు, అధికారులు ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐకె ఓసీ మేనేజర్ గొట్టిముక్కుల శంకర్, గని వెల్ఫేర్ ఆఫీసర్ రామాచారి, ఓవర్‌మెన్లు స్వరూప్, బండారి తిరుపతి, రమణకుమార్, అన్వేష్, ఏపీ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది, ఓఎస్ గోవర్ధన్, బంధువులు ,సహచర ఉద్యోగులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్ సెక్టార్‌లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం





**జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** మహిళా, శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సెక్టార్‌లో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ పాల్గొని మాట్లాడారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి, సీడీపీవో విష్ణుప్రియ, సూపర్‌వైజర్ జ్యోతితో కలిసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాలను చిన్ననాటి నుంచే అలవర్చాలని సూచించారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ప్రారంభ విద్యపై అవగాహన మరింత పెంచాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బి.సి. సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పథకం అందాలి**

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటించి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పథకం అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సమితి సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి డిమాండ్ చేశారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను నిష్పక్షపాతంగా గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరు చేయాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం, పక్షపాతానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు. అర్హుల జాబితాను పారదర్శకంగా ప్రకటించాలని, పేరు రాని అర్హులకు అభ్యంతరాలు, ఫిర్యాదులు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించని కాంట్రాక్టర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బోయిరె ప్రకాశ్, కోదురుపాక మహేశ్, ధర్మయి రాకేశ్ పాల్గొన్నారు.

## కల్తీ ఆహారంపై ఉక్కుపాదం

**హోటళ్లు, బేకరీల్లో విస్తృత తనిఖీలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 ప్రజా జ్యోతి** జిల్లాలో ఆహార పదార్థాల్లో కల్తీకి అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్లు, బేకరీలు, తినుబండారాల దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వ్యాపార అనుమతులు, దుకాణాల రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో ఆహార తయారీకి వినియోగించే ముడి పదార్థాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆహారం ద్వారా వ్యాధులు, విషబాధ ఘటనలు చోటుచేసుకోకుండా శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. తనిఖీల్లో గుర్తించిన ఉల్లంఘనలు, సంబంధిత వ్యాపార సంస్థల వివరాలను పత్రికలకు అందేలా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సింగరేణి భవన్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ రివ్యూ సమావేశం




మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తి పాల్గొని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం క్లరికల్ పోస్టుల భర్తీ కోసం యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు భర్తీ ప్రక్రియ చేపట్టకపోవడంతో ప్రతిభ కలిగిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు నిరాశకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే క్లరికల్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అండర్‌గ్రౌండ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్ఫేస్ బ్యాక్‌లాగ్ పోస్టులను కల్పించకుండా, యాక్టింగ్స్ ఇవ్వకుండా ఏడాది పాటు ఖాళీగా ఉంచి అనంతరం వాటిని జనరల్ కేటగిరీలోకి మార్చడం అన్యాయమని పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్‌లో కఠినతరమైన పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో యాక్టింగ్స్ చేయిస్తూ, లైట్ జాబ్‌లను ఇతరులకు కేటాయిస్తూ వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో డీఓపీటీ మార్గదర్శకాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ సింగరేణిలో వాటిని నిర్వహించడం లేదని తెలిపారు. ఇకపై త్రైమాసిక సమావేశాలు నిర్వహించాలని కోరారు. సర్వేయర్ గ్రేడ్-ఏ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, డీఓపీటీ మార్గదర్శకాల ప్రకారం సింగరేణి కార్మికులకు కేటాయించే క్వార్టర్లలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, కమిషన్ సభ్యులతో నిర్వహించే ప్రతి సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను రికార్డు చేసి, వాటి కాపీలను అసోసియేషన్ ప్రతినిధులకు అందించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి యాజమాన్యం తీసుకున్న చర్యలను కూడా వివరించాలని తెలిపారు. ఫోకల్ పాయింట్లలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతూ చిన్నచిన్న విషయాలకే వార్నింగ్ లెటర్లు, ఛార్జిషీట్లు, బదిలీల వంటి చర్యలు తీసుకుని వారిని భయాందోళనలకు గురిచేసే వైఖరిని యాజమాన్యం మార్చుకోవాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు గొల్ల రమేష్, సభ్యులు చేసిన సూచనలపై కమిషన్ సానుకూలంగా స్పందించింది. సమస్యల పరిష్కారం కోసం త్వరలో సింగరేణి యాజమాన్య ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కమిషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ సాయిపవన్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వాంకుడోతు శివ, రాష్ట్ర కోశాధికారి పల్లకొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం.. ప్రాణదానం

**స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలి**

**ఒక్క యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలు కాపాడొచ్చు**

**డీఎంహెచ్ఓ డాక్టర్ నరేంద్ర రాథోడ్ పిలుపు**




మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 1న నిర్వహించనున్న రక్త సహాయ ఉద్యమం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేంద్ర రాథోడ్ అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. లైన్స్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేంద్ర రాథోడ్ మాట్లాడుతూ, రక్తదానం అన్ని దానాలకంటే గొప్పదని, సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రక్తదానం నొప్పిలేని ప్రక్రియ అని, 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగి, కనీసం 45 కిలోల బరువుతో ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తాన్ని ఎక్కడైనా, ఎప్పుడైనా అవసరమైన వారికి అందించేందుకు స్వచ్ఛంద దాతలు ముందుకు రావాలని కోరారు. మన శరీరంలో రక్తకణాలు నిరంతరం పునరుత్పత్తి అవుతాయని, ఆరోగ్యవంతులు నిర్ణీత వ్యవధిలో రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి హాని ఉండదన్నారు. సేకరించిన ప్రతి యూనిట్ రక్తానికి అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించిన అనంతరం రోగులకు అందజేస్తామని తెలిపారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర పరిస్థితులు, గర్భిణులకు ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం, రక్తహీనత, క్యాన్సర్, సికిల్ సెల్, తలసీమియా వంటి అనేక పరిస్థితుల్లో రక్తం అవసరమవుతుందని వివరించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, రక్తాన్ని మనం తయారు చేయలేమని, కొనలేమని, కేవలం స్వచ్ఛంద దాతల ద్వారా మాత్రమే సేకరించగలమని అన్నారు. ఒకరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 1న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సహకారంతో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, రెడ్‌క్రాస్, లైన్స్ క్లబ్బులు, ఇతర ఎన్జీవోలు, ఎన్‌సీసీ, స్వచ్ఛంద కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, వైద్య సిబ్బంది, లైన్స్ క్లబ్ అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న కార్మికుడికి టీజీబీకేఎస్ ఘన సన్మానం



మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): ఆర్‌కేఎన్‌టీ గనిలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందుతున్న వెల్డర్ రాజమౌళిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీజీబీకేఎస్) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజమౌళికి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి, పదవీ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, కేంద్ర నాయకులు లాల, బ్రాంచ్ సెక్రటరీ వెంగల కుమారస్వామి, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవేందర్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, మైన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండు రాజు, టీజీబీకేఎస్ నాయకులు తలారి రవి, శంకర్, హరీష్, తిరుపతి, దినకర్ కుమార్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావానికి గుర్తింపు

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**



మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): సమర్థవంతంగా, అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన బొజ్జ సురేందర్‌కు బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా సురేందర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమైన ఘట్టమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ సురేందర్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సురేందర్, ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని, ఆయన పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, భీమేష్, ఆర్ఐ మల్లేశం, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు తిరుపతి, సభ్యులు కపిల్, సురేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బొగ్గు గని పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బాధలు, డిమాండ్ ల పై ప్రత్యేక స్టోరీ ..!!!!

## సీఎంపీఎస్-1998 పెన్షన్ సవరణ కోసం పెన్షనర్ల పోరాటం

## కోల్ ఇండియా, సింగరేణి, సీఎంపీఎఫ్ పెన్షనర్ల ప్రధాన డిమాండ్లు

**మంచిర్యాల, 30,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సీఎంపీఎఫ్ పెన్షనర్లు కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998లో సమగ్ర సవరణ కోసం చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నారు. పెరుగుతున్న జీవన వ్యయం, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెన్షన్ పెంచాలని, సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులకు పూర్తి సర్వీస్ ఆధారంగా పెన్షన్ కల్పించాలని పెన్షనర్ సంఘాలు కూడా కోరుతున్నాయి. పూర్తీ వివరాలు ఇలా ఉన్నాయి .

**ప్రధానంగా సీఎంపీఎస్--1998లో పెన్షన్ రివిజన్ సమస్య..........**

కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 అమల్లోకి వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ, పెన్షనర్లకు అందుతున్న పెన్షన్ మొత్తాన్ని సమగ్రంగా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని పెన్షనర్ సంఘాలు పేర్కొంటున్నాయి. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, వైద్య ఖర్చులు, జీవన వ్యయం నేపథ్యంలో ప్రస్తుత పెన్షన్ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మూడేళ్లకోసారి సమీక్ష నిబంధన.......... సీఎంపీఎస్--1998లో పెన్షన్ ఫండ్ పరిస్థితిని నిర్ణీత వ్యవధిలో సమీక్షించేందుకు ఆక్చువరీయల్ వాల్యుయేషన్‌కు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఫండ్ పరిస్థితిని పరిశీలించి, అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని పెన్షనర్లు కోరుతున్నారు. గతంలో ఈ ప్రక్రియ క్రమబద్ధంగా జరగకపోవడం పై కాగ్ కూడా తన నివేదికలో పరిశీలనలు నమోదు చేసింది. రూ.500 నుంచి రూ.1,000 వరకు అతి తక్కువ పెన్షన్లు....... తక్కువ పెన్షన్ పొందుతున్న పాత పెన్షనర్లు, ముఖ్యంగా కుటుంబ పెన్షనర్ల ఆర్థిక పరిస్థితి తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని సంఘాలు చెబుతున్నాయి. అత్యల్ప పెన్షన్‌పై ఆధారపడుతున్న కుటుంబాలకు ప్రస్తుత జీవన పరిస్థితుల్లో గౌరవప్రదమైన జీవనం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు .

**30 సంవత్సరాల సర్వీస్ పరిమితి తొలగించాలి.............**

సింగరేణి, కోల్ ఇండియా సంస్థల్లో 32, 35 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులు ఉన్నారు. అయితే పెన్షన్ లెక్కింపులో 30 సంవత్సరాల సర్వీస్ పరిమితి అంశం కొనసాగుతుండటంతో, అదనంగా పనిచేసిన సంవత్సరాలకు తగిన ప్రయోజనం అందడం లేదని పెన్షనర్ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

**పూర్తి సర్వీస్‌కు అనుగుణంగా పెన్షన్ ఇవ్వాలి..........**

ఉద్యోగి ఎంతకాలం పనిచేశాడో అంతకాలాన్ని పరిగణనలోకి తీసుకుని పెన్షన్ లెక్కించాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 30 సంవత్సరాల పరిమితిని తొలగించి, 32, 35 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ పనిచేసిన వారికి పూర్తి పెన్షన్ సర్వీస్ ఆధారంగా పెన్షన్ నిర్ణయించాలని కోరుతున్నాయి. అలాగే పెన్షనర్లకు డియర్‌నెస్ రిలీఫ్ ఇవ్వాలి....ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర రంగాల పెన్షనర్లకు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డియర్‌నెస్ రిలీఫ్ అందుతున్న నేపథ్యంలో, సీఎంపీఎస్ పెన్షనర్లకు కూడా కరవు భత్యం తరహాలో డియర్‌నెస్ రిలీఫ్ కల్పించాలని పెన్షనర్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ద్రవ్యోల్బణం పెరిగిన ప్రతిసారీ పెన్షనర్లపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు డీఆర్



అవసరమని పేర్కొంటున్నాయి.

**పెన్షన్ ఫండ్‌ను బలోపేతం చేయాలి.............**

సీఎంపీఎఫ్ పెన్షన్ ఫండ్‌కు అవసరమైన స్థాయిలో నిధులు సమకూర్చాలని పెన్షనర్లు కోరుతున్నారు. బొగ్గు విక్రయాలపై ప్రత్యేక సెస్ విధించడం, కోల్ ఇండియా ద్వారా అదనపు నిధులు కేటాయించడం లేదా ఇతర ఆర్థిక వనరుల ద్వారా పెన్షన్ ఫండ్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిదంగా బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌పై బాధ్యత....... సీఎంపీఎఫ్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ పెన్షన్ ఫండ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి, ఆక్చువరీయల్ వాల్యుయేషన్ ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పెన్షనర్ సంఘాలు కోరుతున్నాయి. పెన్షన్ ఫండ్‌కు సంబంధించిన సమస్యలను దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ జోక్యం అవసరం.............**

సీఎంపీఎస్--1998లో సమగ్ర సవరణకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా చొరవ చూపాలని పెన్షనర్లు కోరుతున్నారు. పెన్షన్ ఫండ్ ఆర్థిక పరిస్థితి, ఆక్చువరీయల్ వాల్యుయేషన్, పెన్షన్ మొత్తాలు, సర్వీస్ పరిమితి తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**2017 కాగ్ నివేదికలోనూ ప్రస్తావన............**

సీఎంపీఎఫ్ నిర్వహణ, ఆక్చువరీయల్ వాల్యుయేషన్, పెన్షన్ ఫండ్‌కు సంబంధించిన అంశాలపై 2017 కాగ్ నివేదికలో పలు పరిశీలనలు నమోదయ్యాయి. పెన్షన్ ఫండ్‌పై క్రమం తప్పకుండా సమీక్ష అవసరమని, గతంలో జరిగిన ఆక్చువరీయల్ వాల్యుయేషన్ ల సిఫార్సుల అమలులో సమస్యలు ఉన్నాయని నివేదికలో పేర్కొన్న అంశాలను పెన్షనర్ సంఘాలు ప్రస్తావిస్తున్నాయి.

**2026లో రూ.1,000 కనీస కుటుంబ పెన్షన్............**

2026లో కేంద్ర ప్రభుత్వం కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌కు సంబంధించిన సవరణ ద్వారా కొన్ని పాత కుటుంబ పెన్షన్ పథకం లబ్ధిదారులకు నెలకు రూ.1,000 కనీస పెన్షన్‌ను నిర్దేశించింది. అయితే ఇది సీఎంపీఎస్--1998 కింద ఉన్న ప్రతి పెన్షనర్‌కు సమగ్ర పెన్షన్ రివిజన్ జరిగినట్లుగా భావించరాదని పెన్షనర్ సంఘాలు పేర్కొంటున్నాయి. సమగ్ర పెన్షన్ రివిజన్ చేయాలి.. అత్యల్ప పెన్షన్ పొందుతున్న వారికి కనీస మొత్తాన్ని నిర్ణయించడం మాత్రమే కాకుండా, సీఎంపీఎస్--1998 కింద ఉన్న పెన్షనర్లందరికీ సమగ్ర పెన్షన్ సవరణ చేపట్టాలని సంఘాలు కోరుతున్నాయి. ప్రస్తుత జీవన వ్యయం, ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చులను పరిగణనలోకి తీసుకుని కొత్త పెన్షన్ విధానాన్ని



రూపొందించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**జంతర్ మంతర్ వరకు పెన్షనర్ల పోరాటం............**

సీఎంపీఎస్--1998లో సమగ్ర సవరణ, డియర్‌నెస్ రిలీఫ్, పూర్తి సర్వీస్‌కు పెన్షన్, పెన్షన్ ఫండ్ బలోపేతం తదితర డిమాండ్ల సాధన కోసం పెన్షనర్ సంఘాలు దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. అవసరమైతే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు, చట్టపరమైన పోరాటాలను కొనసాగిస్తామని సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు.

**సింగరేణి పెన్షనర్లకు ప్రత్యేక ప్రాధాన్యం...............**

సింగరేణిలో దశాబ్దాల పాటు సేవలందించిన వేలాది మంది విశ్రాంత ఉద్యోగులు ప్రస్తుతం సీఎంపీఎస్ పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. తెలంగాణలో సింగరేణి పెన్షనర్ల సంఖ్య గణనీయంగా ఉన్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యం, సీఎంపీఎఫ్ అధికారులు పెన్షనర్ల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని సంఘాలు కోరుతున్నాయి.

**పెన్షనర్ల ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలి**

కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ లో కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలి, సీఎంపీఎస్--1998 కింద పెన్షన్‌ను సమగ్రంగా సవరించాలి...

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు : ఏ.వేణుమాధవ్, రాళ్లబండి రాజన్న**

కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ లో కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలి, సీఎంపీఎస్--1998 కింద పెన్షన్‌ను సమగ్రంగా సవరించాలి. పెన్షనర్లకు డియర్‌నెస్ రిలీఫ్ కల్పించాలి. 30 సంవత్సరాల సర్వీస్ పరిమితిని తొలగించాలి. పూర్తి పెన్షన్ సర్వీస్ ఆధారంగా పెన్షన్ లెక్కించాలి. పెన్షన్ ఫండ్‌ను మరింత బలోపేతం చేయాలి. ఆక్చువరీయల్ వాల్యుయేషన్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పెన్షన్ సవరణపై నిర్ణయం తీసుకోవాలి. తక్కువ పెన్షన్ పొందుతున్న పెన్షనర్లకు గౌరవప్రదమైన కనీస పెన్షన్ కల్పించాలి. దశాబ్దాల పాటు బొగ్గు గనుల్లో పనిచేసిన కార్మికుల వృద్ధాప్య జీవితానికి భద్రత కల్పించడమే సీఎంపీఎస్--1998 లక్ష్యం కావాలని, పెన్షన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా కేంద్ర ప్రభుత్వం సమగ్ర పెన్షన్ సవరణ చేపట్టాలనిన్నారు. దేవిదంగా కనీస పెన్షన్ రూ.15,000 లు చెల్లించాలి. బొగ్గు సంస్థల లాభాలనుంచి 5 శాతం పెన్షన్ ఫండ్ కు నిధులు చేకూర్చాలి. సి కేర్ పోర్టల్ లో పెన్షన్ గ్రీవెన్సు ఏర్పాటు చేయాలి. విడో పెన్షన్ చెల్లింపులో జాప్యం నివారించాలి. కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ లో కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.వేణుమాధవ్, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న లు కోరారు.

## ఎస్ఐ శ్యామ్‌రావుకు ఘన వీడ్కోలు

**సుదీర్ఘ పోలీస్ సేవలకు సన్మానం**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ శ్యామ్‌రావుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయనను శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి బహుమతిని అందజేశారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించిన కాలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సేవలందించడంలో శ్యామ్‌రావు చూపిన నిబద్ధతను ఎస్పీ అభినందించారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు సేవలందించారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది శ్యామ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకు ఫారెస్ట్ రెవెన్యూ అధికారులతో జాయింట్ సర్వే

**పాల్గొన్న కాగజ్నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి,ఫారెస్ట్ డివిజనల్ అధికారి భార్గవ్ కుమార్, సిర్పూర్(టి) తహసిల్దార్ రహీముద్దీన్**

**ఆధారాలను హైకోర్టుకు అందజేస్తాం.ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్:బిబి**





సెప్టెంబర్30, సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)రేంజ్ ముత్తంపేట్ సెక్షన్ కడంబా రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని భూములను, సిర్పూర్(టి)మండలం దోర్పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు తమవిగా పేర్కొంటూ హైకోర్టును ఆశ్రయించడంతో, హైకోర్టు ఆదేశాల మేరకు కాఘజ్నగర్ సబ్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఫారెస్ట్ డివిజనల్ అధికారి భార్గవ్ కుమార్, తహసిల్దార్ రహీం ఉద్దీన్ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెవెన్యూ అటవీ శాఖల సిబ్బందితో కలిసి జాయింట్ సర్వేలో పాల్గొన్నారు. త్వరలోనే వివాదానికి పరిష్కారం లభిస్తుందని, ఆధారాలను హైకోర్టుకు అందజేస్తామని, హైకోర్టు తీర్పు ప్రకార మే ప్రజలు మరియు అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు.

## కలమడుగులో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు



**జన్నారం,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి)** మండలంలోని కలమడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం రోజున ప్రభుత్వం ద్వారా ఆర్బీఎస్కే (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్) ఆధ్వర్యంలో స్క్రీనింగ్ పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ డా.గౌరీశంకర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, అవసరమైన మెడిసిన్స్ ఉచితంగా అందిస్తామని తెలిపారు. దాదాపుగా 156 మందికి టెస్ట్ లు నిర్వహించారు.కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మెడిసిన్ మరియు కంటి అద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కట్ట రాజమౌళి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఆర్బీఎస్కే వారు పాఠశాలల్లో వచ్చి అన్ని రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం విద్యార్థులకు ఎంతో మేలు అని అన్నారు.156 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెడిసిన్స్ అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే సిబ్బంది కీర్తన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

**బ్లాక్ స్పాట్ల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి**

**మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేయాలి: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 ప్రజా జ్యోతి** జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎస్పీ నితికా పంత్‌తో కలిసి రహదారి భద్రతపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపై పశువులు, కుక్కల సంచారాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులపై గుంతలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తనిఖీలు చేపట్టాలని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఇతర వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించేందుకు అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీఎస్పీలు అశోక్, వహిదుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అశోక్ రోడ్‌లో మోహన్ హత్య కేసు.. భార్య, కుమార్తె అరెస్ట్

**మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు**



**మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని అశోక్ రోడ్‌లో సెప్టెంబర్ 29న జరిగిన మోహన్ హత్య కేసులో మృతుడి భార్య జమున (39), ఆమె కుమార్తెను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు బుధవారం వివరాలు తెలిపారు . ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు మోహన్, అతని భార్య జమున మధ్య వివాహ సంబంధిత మనస్పర్థల కారణంగా సెప్టెంబర్ 28న రాత్రి గొడవ జరిగింది. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న జమున తన కుమార్తెతో కలిసి సెప్టెంబర్ 29న తెల్లవారుజామున మోహన్‌పై రోకలిబండతో తలపై బలంగా కొట్టినట్లు తెలిపారు. దీంతో తీవ్రంగా గాయపడిన మోహన్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు దర్యాప్తులో నిందితుల ప్రమేయం వెలుగులోకి రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఇద్దరినీ గౌరవ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు తెలిపారు.

## బాలికల గురుకులంలో ఆకస్మిక తనిఖీ

**విద్యార్థినుల వసతులపై ఆరా**

**నాణ్యమైన విద్య.. పౌష్టికాహారంపై దృష్టి**





**ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలికల విభాగాలను గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జాదవ్ అంబాజీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినుల హాజరు, తరగతుల్లో బోధన, వసతిగృహ నిర్వహణ, భోజనశాల, వంటశాల, పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, వైద్య సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, వసతి, ఆరోగ్యం, విద్యాభ్యాసంపై వివరాలు తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందేలా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బాలికల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. రికార్డులు, హాజరు, వసతిగృహ నిర్వహణను పరిశీలించి విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు జాదవ్ మహేశ్వరి, అరుణశ్రీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి

**సంస్థ మనుగడను కాపాడాలి.. కార్మికుల హక్కులను పరిరక్షించాలి**

**మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**





**మంచిర్యాల, 30, సెప్టెంబరు (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రూ.55 వేల కోట్లను వెంటనే చెల్లించి సంస్థ మనుగడను కాపాడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలు, సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల సంక్షేమం, భద్రతను పట్టించుకో వడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వారు విమర్శలు చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో బుధవారం నస్పూర్ పట్టణంలోని సీసీసీ కార్నర్ వద్ద నిర్వహించిన సింగరేణి ధర్నాలో మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్, రామారావు పటేల్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణకు కీలకమైన ఆర్థిక, పారిశ్రామిక సంస్థ అని, దాని మనుగడను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు పేరుకు పోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలతో పాటు కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం వాటా చెల్లించాలని, కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, గనుల్లో భద్రతా పరికరాలను సకాలంలో అందించాలని, డిస్మిస్ కార్మికులకు మరో అవకాశం కల్పించాలని బీజేపీ నాయకులు కోరుతున్నారు. నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహించి కార్మికుల వైద్య సమస్యలను పరిష్కరించాలని కూడా డిమాండ్ చేశారు. సింగరేణి బకాయిలపై గత కొన్ని రోజులుగా రాజకీయ పార్టీల మధ్య భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. బీజేపీ రూ.55 వేల కోట్ల బకాయిలను ప్రస్తావిస్తుండగా, ఇతర రాజకీయ పక్షాలు కూడా సింగరేణికి రావాల్సిన బకాయిలు, బొగ్గు సరఫరా, విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలను లేవనెత్తుతున్నాయి.కోల్‌బెల్ట్ ప్రాంతమైన మంచిర్యాల, శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చిన అగ్ర నాయకులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు, బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సింగరేణిని బలోపేతం చేయడంతో పాటు కార్మికుల హక్కులు, సంక్షేమాన్ని పరిరక్షించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. అదేవిధంగా ఏ ప్రాంతంలోని సింగరేణి కార్మికు లు కూడా అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు నిలిపివేయాలి

**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల వివరాలను బహిరంగ పరచడంతో పాటు, ప్రతి ఓటరుకు అభ్యంతరం తెలిపే అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై ప్రజల్లో ఉన్న సందేహాలకు ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని, సీఈసీ జ్ఞానేష్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని సీపీఐ డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్లతో అక్టోబర్ 1న కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష



పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, నక్క వెంకటస్వామి, మామిడి గోపి, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి, కౌన్సిలర్లు కొడగాని సాంబయ్య, మినుగు ముని, ప్రజాసంఘాల నాయకులు మండల శ్రీనివాస్, కారుకూరి రాయలింగు, ఎండి హుస్సేన్, గజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీకి కదలాలి

**కేంద్ర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలి**

**పరీక్షల్లో పేపర్ లీకేజీలకు అడ్డుకట్ట వేయాలి**

**అక్టోబర్ 2న జంతర్‌మంతర్ వద్ద డీవైఎఫ్ఐ నిరసన**

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు తక్షణమే నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 2014 ఎన్నికల సమయంలో యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఆ హామీ అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖలు, భద్రతా బలగాల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించకుండా బలోపేతం చేయాలని, దేశ సంపదను కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా విధానాలు అమలు చేయాలని కోరారు.

**పేపర్ లీకేజీలకు చెక్ పెట్టాలి**




దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని, ప్రశ్నపత్రాల లీకేజీలకు కారణమవుతున్న వ్యవస్థాగత లోపాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సంవత్సరాల తరబడి కష్టపడి సాధించిన అవకాశాలు పేపర్ లీకేజీలతో దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని కోరారు.

**నిరసనకు భారీగా తరలిరావాలి**

ఉద్యోగాల భర్తీ, నియామక ప్రక్రియ వేగవంతం, పోటీ పరీక్షల్లో పారదర్శకత తదితర డిమాండ్లపై నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులు, యువతకు రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, జిల్లా కోశాధికారి దుర్గం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు ఉచిత విద్యాబోధన

**నవోదయ.. ఏకలవ్య సీట్లే టార్గెట్**

**మారుమూల పిల్లల కోసం స్థానిక యువత చొరవ**

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** మారుమూల గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, నవోదయ, ఏకలవ్య మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో ఆదివాసి ప్రాథమిక విద్యా వికాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ఎల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని జెండాగూడలో కొమురం భీం స్ఫూర్తితో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు స్థానిక యువత విద్యార్థులకు బోధన అందించనున్నారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పెంపొందించి, భవిష్యత్‌లో మెరుగైన విద్యావకాశాలు అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి గిరిజన యువత, గ్రామస్తులు సహకరించాలని కోరారు.



కార్యక్రమంలో సర్పంచ్ కాత్లే నీలా బాయి, గ్రామ పటేల్ కాత్లే చిన్ను, కొమురం వెంకటేష్, పంద్రం జయవంత్, కాత్లే హర్షిత్, సల్మాన్ రాజ్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ లెర్నింగ్ తో గణిత బోధన మరింత ప్రతిభావంతం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్





**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి** విద్యారంగంలో విప్లవాత్మక మార్పులతో చేపట్టిన డిజిటల్ లెర్నింగ్ విదానంతో గణిత బోధన మరింత ప్రతిభావంతంగా జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న "ఎ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారితో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో గణితం పై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి తార్కిక ఆలోచన సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఆధునిక సాంకేతికతను గణిత బోధనలో విస్తృతంగా వినియోగించాలని తెలిపారు. సాంప్రదాయ బోధన విధానాలతో పాటు ఆధునిక సాంకేతిక వనరులను సమర్ధవంతంగా వినియోగించడం ద్వారా విద్యార్థులకు క్లిష్టమైన గణిత భావనలను సులభంగా, ఆసక్తికరంగా, దృశ్య రూపంలో అర్థమయ్యేలా బోధించవచ్చని తెలిపారు. ఆధునిక సాంకేతికతను ఉపాధ్యాయుడి బోధన సామర్థ్యాన్ని మరింత పెంచే శక్తివంతమైన సాధనంగా చూడాలని తెలిపారు. శిక్షణలో ఉపాధ్యాయులు పొందిన జ్ఞానం, నైపుణ్యాలను తరగతి గదులలో ఆచరణలోకి తీసుకువచ్చి ప్రతి విద్యార్థికి నాణ్యమైన గణిత అభ్యాసనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసనా స్థాయికి అనుగుణంగా డిజిటల్ వనరులను వినియోగిస్తూ లెర్నింగ్ బై డూయింగ్, యాక్టివిటీ బెస్ట్ లర్నింగ్ విధానాలను ప్రోత్సహించాలని, విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాల సాధన గణిత అభ్యాసన ఫలితాల మెరుగుదల కోసం ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నాణ్యత సమన్వయకర్త ఉప్పులేటి శ్రీనివాస్, కేంద్ర నిర్వాహకులు మహేశ్వర్, రిసోర్స్ పర్సన్లు, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై నిర్ణీత వ్యవధిలో సమీక్షలు

## ప్రమోషన్లు, నియామకాల్లో పూర్తి పారదర్శకత పాటిస్తాం

## సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

**మంచిర్యాల, 30,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నియామకాలు, ప్రమోషన్లు తదితర సమస్యలపై నిర్ణీత వ్యవధిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. సింగరేణి భవన్‌లో బుధవారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను ప్రస్తావించిన ఛైర్మన్ బక్కి వెంకటయ్య, వాటి పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టర్ల కింద పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా సంస్థ చొరవ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ సంస్థలో ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబ భావనతో పనిచేస్తున్నారని, అన్ని విషయాల్లో పారదర్శకత పాటిస్తూ సింగరేణి ముందుకు సాగుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లు, నియామకాల విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అర్హత కలిగిన వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే భూగర్భ గనుల్లో కష్టతరమైన విధులు



నిర్వహిస్తున్న లైన్‌మెన్, కోల్ కట్టర్, సపోర్ట్‌మెన్, టింబర్‌మెన్ తదితర కార్మికులకు ప్రోత్సాహకాలు అందించే విధంగా విధివిధానాలను రూపొందించాలని పర్సనల్ విభాగం అధికారులను సీఎండీ ఆదేశించారు.సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌తో పాటు సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం.తిరుమలరావు, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, పర్సనల్ విభాగం జనరల్ మేనేజర్లు జి.కిరణ్‌కుమార్, అజయ్‌కుమార్, మురళీధర్‌రావు, చీఫ్ లైజన్ ఆఫీసర్లు దుర్గం రామచందర్, వీసం కృష్ణయ్య, లైజన్ సెల్ ఇన్‌చార్జి నరేన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.సమావేశానికి ముందు సింగరేణిలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యతో విడిగా సమావేశమై పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు

## కేటీఆర్ ప్రారంభించిన గిఫ్ట్ ఏస్మైల్ ద్వారా విద్యార్థులకు భరోసా

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్

### విద్యార్థిని కి ల్యాప్ టాప్



**నేరడిగొండ, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ప్రారంభించిన గిఫ్ట్ ఏస్మైల్ ద్వారా విద్యార్థులకు భరోసా కల్పించడం జరుగుతుందని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు.నిర్మల్ జిల్లా తాంద్ర గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన యువతి రాథోడ్ గోవింద్ రావ్ లలిత కుమార్తె రాథోడ్ ప్రియాంక ఐఐటి ఇండోర్‌లో సీటు సాధించిన పిదప విద్య కొరకు అవసరమైన ల్యాప్టాప్ కొరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను ఆశ్రయించారు.స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ యువతి రాథోడ్ ప్రియాంక కిల్యాప్టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ ప్రారంభించిన గిఫ్ట్ ఏస్మైల్ కార్యక్రమం అనేకమంది పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణ డ్యామ్ వాగులో దూకి వృద్ధురాలి ఆత్మహత్య



**సారంగాపూర్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి** కౌట్ల (బి) గ్రామానికి చెందిన దేవి చిన్నమ్మ (65) స్వర్ణ డ్యామ్ వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా విషాదం నింపింది.వివరాల్లోకి వెళితే.. కౌట్ల (బి) గ్రామానికి చెందిన దేవి చిన్నమ్మ భర్త కొన్ని సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉండటంతో పాటు, కుటుంబ కలహాల కారణంగా కొంతకాలంగా మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆమె స్వర్ణ డ్యామ్ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది.మృతురాలి కుమారుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వృద్ధురాలి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపై వచ్చిన వార్తకు సూపరింటెండెంట్ వివరణ

**మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో భూక్య బుజ్జి (42) అనే రోగికి వైద్యం అందించలేదంటూ వచ్చిన వార్తపై ఆస్పత్రి సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారికి బుధవారం లేఖ ద్వారా వాస్తవాలను వెల్లడించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపిన వివరాల ప్రకారం.. భూక్య బుజ్జి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముఖం వాపుతో క్యాజువాలిటీకి వచ్చారు. ఆమెకు ఇప్పటికే కిడ్నీ సంబంధిత వ్యాధి (సీకేడీ), సీవీఏతో కుడివైపు హెమిపారెసిస్ ఉన్నట్లు పేర్కొన్నారు. డయాలసిస్ కోసం ఫిస్టులా ఆపరేషన్ చేయించుకోవాలని గతంలో సూచించినప్పటికీ అది జరగలేదని తెలిపారు. ఆమెకు క్రియాటినిన్ స్థాయి 8.3గా ఉండటంతో పాటు తీవ్రమైన పల్మనరీ ఎడిమా ఉన్నట్లు, ప్రోటోకాల్ ప్రకారం లక్షణాల ఆధారంగా చికిత్స అందించామని తెలిపారు. ఆస్పత్రిలో నెఫ్రాలజిస్ట్ అందుబాటులో లేని కారణంగా అత్యవసర డయాలసిస్ అవసరాన్ని రోగి కుటుంబ సభ్యులకు వివరించి, మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రానికి తరలించాలని సూచించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఒక పురుష



OFFICE OF THE SUPERINTENDENT, GOVT. GENERAL HOSPITAL, MANCHERIAL

From,
Superintendent,
Govt. General Hospital, Mancherial

To
The Dist. Public Relation Officer,
Mancherial.

Rc. No.3310/GGH-MNCL/2026, Dated: 30.09.2026

Sir,

Sub:- GGH Mancherial – Medical Administration – Rejoinder to the Adverse news patient name Smt. Bhukya Bujji, 42 Yrs. – Submission of actual facts – Regarding.

Ref:- News HM TV on 29.9.2026.

-o0o-

With reference to the subject cited a news was published in HM TV on 30.09.2026 Smt. Bhukya Bujji, 42 Yrs. came to Casuality with complaints of shortness of breath and facial puffiness. Patient is a known case of CKD and CVA with right hemiparesis. Patient was advised to get operated for fistula for Dialysis at GGH which was not done.

Patient present creatinine was 8.3 with severe pulmonary edema patient was managed symptomatically as per protocol and counselled regarding the non availability of a nephrologist and the need for emergency dialysis, and advised admission and explained about the role of higher centre for definitive management [Dialysis]. Late a male attendant claiming to be her son and apparently under the influence of alcohol became aggressive towards the female staff and Doctors regarding the transfer to higher centre.

The attender assaulted the security person and took the patient on a wheelchair towards the local MLA residence, for which the police were informed at 12.30 AM on 30.09.2026. The patient was subsequently brought back to the casuality by the RMO of the Hospital. Later the patient was admitted and shifted to ICU and symptomatically treated. There was no delay in examination, treatment or counselling of the patient and their attendants.

Patient was referred to higher centre in the after noon on 30.09.2026 from ICU after counselling regarding the need of the Dialysis.

This is submitted for favour of your kind information.

Yours faithfully,

Superintendent
Govt. General Hospital, Mancherial

Copy Submitted to Hon'ble Dist. Collector, Mancherial for kind information.

అటెండర్ తనను రోగి కుమారుడిగా చెప్పుకుని, మద్యం మత్తులో మహిళా సిబ్బంది, వైద్యుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు భద్రతా సిబ్బందిపై దాడి చేశాడని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అనంతరం రోగిని వీల్‌చైర్‌లో స్థానిక ఎమ్మెల్యే నివాసం వైపు తీసుకెళ్లినట్లు, ఈ విషయాన్ని ఉదయం 12.30 గంటలకు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు సూపరింటెండెంట్ వివరించారు. తర్వాత రోగిని ఆస్పత్రి ఆర్ఎంఓ తిరిగి క్యాజువాలిటీకి తీసుకువచ్చి, ఆస్పత్రిలో చేర్పించి ఐసీయూకు తరలించి నట్లు తెలిపారు. అక్కడ రోగికి లక్షణాల ఆధారంగా చికిత్స అందించడంతో పాటు డయాలసిస్ అవసరం, ఉన్నత వైద్య కేంద్రానికి వెళ్లాల్సిన ఆవశ్యకతపై కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. చికిత్స, పరీక్షలు లేదా కౌన్సెలింగ్‌లో ఎలాంటి జాప్యం జరగలేదని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు. చివరగా సెప్టెంబర్ 30 మధ్యాహ్నం ఐసీయూ నుంచి డయాలసిస్ అవసరంపై కౌన్సెలింగ్ అనంతరం రోగిని ఉన్నత వైద్య కేంద్రానికి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ వివరాలను జిల్లా కలెక్టర్‌కు కూడా సమర్పించినట్లు లేఖలో తెలిపారు..

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి






**-చెడు వ్యసనాలకు స్నేహాలకు దూరంగా ఉండాలి**

**-యువత బతుకు విలువ తెలుసుకో**

**-బంగారు భవిష్యత్తును నిర్మించుకో**

**-జల్సాలు వద్దు.. అమ్మానాన్నల మాటలే ముద్దు డ్రగ్స్ రహిత**

**-డ్రగ్స్ నివారణకు యువత కృషి చేయాలి**

**-చదువుతో సమాజంలో గుర్తింపు**

**-బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గురుస్వామి**

**బోథ్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**ఒమండలంలోని దన్నూరు బి గ్రామంలో గల హరిజనవాడలో పోలీసులు మీకోసం కార్యక్రమాన్ని బోథ్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గురుస్వామి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు స్నేహాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే కష్టపడి పని చేసుకోవాలని, అమ్మానాన్నల మాటలను తూచా తప్పకుండా పాటిస్తూ, మంచి మార్గంలో నడవాలని సూచించారు. అంతేకాకుండా ఎటువంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంత జీవనాన్ని గడుపుతూ ఐకమత్యంతో కలిసి ఉంటూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుటలో యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. జల్సా లకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్, ఎల్మా రోహిణి వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్, కారం సుజాత, బత్తిని గంగయ్య, పోలీస్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందుండే సర్పంచ్ కూనేరు భూమన్న గ్రామ ప్రజల ప్రశంస

**అర్ధరాత్రి వేళ సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ గణపతి నిమజ్జనానికి సహకారం.. భక్తులకు అన్నదానం**



**సారంగాపూర్, సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి** సారంగాపూర్ గ్రామ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ, సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉంటున్న సర్పంచ్ కూనేరు భూమన్నపై గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. గణపతి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా తెల్లవారుజామున 3:20 గంటల సమయంలో సైతం తన అమూల్యమైన సమయాన్ని కేటాయించి, గ్రామ ప్రజల కోసం క్రేన్‌ను ఏర్పాటు చేయించి నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా సహకరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, గణపతి నిమజ్జనానికి వచ్చిన గ్రామ ప్రజలు, భక్తులు, యువజన సభ్యుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా అర్ధరాత్రి వేళ సైతం అందుబాటులో ఉంటూ సహకరించిన సర్పంచ్ భూమన్న సేవలను గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూనేరు భూమన్నకు, వార్డు సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల కోసం ముందుకొచ్చే సేవాభావం.. గ్రామ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం, వీరికి పలువురు యూత్ సంఘాలు ఘనంగా సన్మానం చేశారు.

## సోనాల టౌన్ ప్రెసిడెంట్ గా కసిరే పోతన్న



**సోనాల, సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి ):**కష్టపడ్డ వారికే ఫలితం అనే సామెత ఇక్కడ రుజువైంది. సోనాల మండల కార్యకర్తల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సీనియర్ నేతకు అధిష్ఠానం నూతన టౌన్ ప్రెసిడెంట్ గా బాధ్యతలను అప్పగించారు. టౌన్ నూతన ప్రెసిడెంట్ కసిరే పోతన్న కు పలువురు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన టౌన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ..తన పదవీ కాలంలో గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# ఆహార భద్రత చట్టం అమలుపై కఠిన పర్యవేక్షణ

**అర్హులందరికీ రేషన్, పౌష్టి కాహారం అందేలా చర్యలు**

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి,**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం-- 2013ను పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్క రికీ రేషన్, పౌష్టికాహారం, ఆ హార భద్రత పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెండు రోజుల క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న గుడ్ల నాణ్యత ను సమావేశంలో చైర్మన్ ప రిశీలించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృ హాలు, రేషన్ దుకాణాల్లో నే మ్‌బోర్డులు ఏర్పాటు చేసి, సంబంధిత బాధ్యుల వివ రాలు, ఫిర్యాదు చేసే విధానం, టోల్‌ఫ్రీ నంబర్లను ప్రజ లకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. విద్యార్థుల కు నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాల హాస్టళ్లలో నిర్వహించిన తని ఖీల సందర్భంగా భోజన వే ళలు, మెనూ అమలు, వంటగది పరిశుభ్రత, వంట సామగ్రి నిర్వహణ, అధికారుల పర్యవేక్షణలో కొన్నిలోపాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో విద్యార్థు సంక్షేమం కోసం పెద్దఎత్తు న కార్యక్రమాలు అమలు చేస్తున్న నేపథ్యంలో సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆదేశించా రు. ఫుడ్ కమిషన్ సభ్యులు ఒరగంటి ఆనంద్ మాట్లాడు తూ, ఆహార భద్రత చట్టం ద్వారా అర్హులైన ప్రతి ఒక్క రికీ పౌష్టికాహారం పొందే హ క్కు కల్పించబడిందన్నారు. గర్భిణీలు, బాలింతలకు పౌ ష్టికాహారం, అవసరమైన వై ద్య సేవలు, ప్రత్యేక సంరక్ష ణ అందేలా చూడాలన్నా రు. అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు బాలామృతం, పాలు, గుడ్లు, పాఠశాల వి ద్యార్థులకు



నిర్దేశిత మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాల్సి ఉందన్నారు. ఆహార భద్రత హక్కుల అమలులో ఉల్లంఘనలు చో టుచేసుకున్నా, పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించినా బాధ్యులపై చ ర్యలు తీసుకునే అధికారం ఫుడ్ కమిషన్‌కు ఉందన్నా రు. అవసరమైన సందర్భా ల్లో నష్టపరిహారం చెల్లించేలా కూడా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడు తూ, జిల్లాలోని 2,566 రేషన్ దుకాణాల ద్వారా 2,27,477 రేష న్ కార్డులకు చెందిన 7,44,4 04 యూనిట్లకు ప్రతి నెల సుమారు 4,500 మెట్రిక్ ట న్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తు తం 20 రేషన్ డీలర్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయని, ఉట్నూర్, ఆదిలాబాద్ డివిజన్‌లలో చెరో 10 ఖాళీలు ఉన్నాయని వివరించారు. కొత్తగా జారీ చేసిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులకు పంపిణీ చేస్తున్నామని, రేషన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట మైన ముందస్తు చర్యలు చే పట్టాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. క్షేత్రస్థా యి తనిఖీల్లో గుర్తించిన లోపాలను తక్షణమే సరిది ద్దాలని సూచించారు. విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించడం, నిర్దేశిత మె నూను తప్పనిసరిగా అమ లు చేయడం, కుక్స్, హెల్ప ర్లు, వార్డెన్లకు అవసరమైన శిక్షణ



ఇవ్వడం, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించ డం, కంప్లైంట్ బాక్సులు ఏ ర్పాటు చేయడం, మెనూ, టోల్‌ఫ్రీ నంబర్లను ప్రదర్శించ డం తప్పనిసరి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లలో పోషకాహారం, పరిశుభ్రత, మౌలిక వసతుల పరిస్థితులను 'పోషణ్ చర్చ' యాప్ ద్వారా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ప ర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగ త పరిశుభ్రత, పోషకాహారం, మానసిక వికాసం, మా దకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు చెప్పారు. అన్ని పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్లను అభి వృద్ధి చేస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యం, పోషణ, పరి శుభ్రతకు సంబంధించిన అంశాలను నిరంతరం పర్య వేక్షిస్తూ, లోపాలు గుర్తించిన వెంటనే సరిదిద్దాలని అధికా రులను ఆదేశించారు. ఈ సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ కమిషన్ చైర్మన్, స భ్యులకు పూల మొక్కలను అందించి స్వాగతం పలికా రు. ఈ సమావేశంలో అదన పు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్. ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవం తి, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, డీఆర్‌డీ ఓ రాథోడ్ రవీందర్, డీఎస్‌వో నందిని, డీఎం సు ధారాణి, డీఈవో మాధవి, డీఎంహెచ్‌వో సాధన, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికా రులు సోనియా, సునీత, సీ డీపీవోలు, ఎంఈవోలు, రేష న్ డీలర్ల సంఘం ప్రతినిధు లు, సంబంధిత శాఖల అధి కారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లపై నిర్లక్ష్యం తగదు

**రైతు సమస్యలపై ఎంపీ, ఎమ్మెల్యే చిత్తశుద్ధి చూపాలి**

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటల కొను గో ళ్లపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశా నికి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే హాజరుకాకపోవడం రైతు స మస్యలపై వారికి ఉన్న చిత్త శుద్ధిని స్పష్టం చేస్తోందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం జి ల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన పత్తి కొనుగోళ్లపై ప్రభుత్వ వై ఖరిని ప్రశ్నించారు. పత్తి కొనుగోళ్ల ప్రారంభ దశలోనే అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోందని జోగు రామ న్న అన్నారు. రైతుల పంట కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తే స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే సమావేశా నికి ఎందుకు హాజరుకా లేదో ప్రజలకు సమాధానం చెప్పా లని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై ప్రజాప్రతినిధు లు చిత్తశుద్ధితో వ్యవహరిం చాలని సూచించారు. ప్రైవే ట్ కొనుగోళ్లు 12వ తేదీ నుంచి, సీసీఐ ద్వారా కొను గోళ్లు 25వ తేదీ నుంచి ప్రా రంభం అవుతాయనే విధా నం వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ప్రైవేట్, సీసీఐ కొనుగోళ్లలో సమన్వయం తీసుకువచ్చి రైతులకు ఇబ్బందులు లే కుండా ఒకేసారి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. స్థాని క బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కేంద్ర ప్రభుత్వంతో, సీసీఐ అధికారులతో చర్చలు జరపడంలో పూర్తిగా విఫలం అవుతున్నారన్నారు. పత్తి రైతుల సమస్యలను పరిష్క రించేందుకు చొరవ చూపా లనీ డిమాండ్ చేశారు. కిసా న్ కపాస్ యాప్ కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిం చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. రైతు లు పండించే పంటలు, ప్రాం తానికనుగుణంగా విత్తనా లు, పంట దిగుబడులు, పంట కోత సమయాల్లో తేడాలు ఉంటాయని జోగు రామ న్న పేర్కొన్నారు. దేశవ్యా ప్తంగా ఒకే రోజున కొనుగోళ్లు ప్రారంభిస్తామనే విధంగా మాట్లాడటం సరైన




విధానం కాదన్నారు. స్థానిక పరిస్థితు లను, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలి చి, పంటలకు సంబంధించి న కొనుగోళ్లలో చొరవ తీసు కుందని జోగు రామన్న అ న్నారు. రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో కొ నుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు, మాయిశ్చర్ సమస్యలు, తాగునీటి కొరత, విద్యుత్ స మస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు రోజుల తర బడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో బేల, జైనథ్, పెన్‌గంగ పరివాహక ప్రాంతాల్లో ఇప్పటికే పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన పరిహారం అందించలేకపో యిందని విమర్శించారు. రైతుల పంట కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి రైతు పంటను కొనుగోలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు చర్యలు చేపట్టా లని జోగు రామన్న డిమాండ్ చేశారు. మరోసారి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి రైతుల స మస్యలపై సమగ్రంగా చర్చిం చాలని కోరారు. రైతుల కు ఎలాంటి సమస్య ఎదురైనా బీఆర్ఎస్ పార్టీ రైతుల ప క్షాన నిలిచి పోరాడుతుంద ని స్పష్టం చేశారు. రైతు స మస్యల పరిష్కారంలో స్థా నిక ప్రజాప్రతినిధులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే బీఆర్ ఎస్ పార్టీ తరఫున ఆందోళ నలు చేపడతామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో గంద్రత్ రమేష్, మెట్టు ప్రసాద్, ఛందల రాజన్న, కుమ్రా రాజు, బట్టు సతీష్, తన్విర్, పందిరి భూమన్న, అశోక్ స్వామి, దయానంద్మ హేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుయ్యాడి గ్రామ సోయా రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోసం కృషి

**తలమడుగు మండలం రు య్యాడి గ్రామంలో సోయా బీన్ పంట నష్టాన్ని పరిశీ లించి, రైతుల సమస్యలు తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30,(ప్రజాజ్యోతి)** రుయ్యాడి గ్రామ రైతులు సోయా పంట సాగు నష్ట పో యిన విధానాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యా యం చేస్తానని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. తలమడుగు మం డలం రుయ్యాడి గ్రామంలో సోయాబీన్ పంటను ఆది లాబాద్ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సా గు చేసిన మాళవిక రకం వె రైటీ విత్తనం సోయాబీన్ పం ట దెబ్బతినడాన్ని, మొక్క లు సరిగా రాకపోవడాన్ని స్వయంగా పరిశీలించి రైతు ల కష్టాలను అడిగి తెలుసు కున్నారు. ఈ రకం విత్తనా లు వేసిన పొలాల్లో కొన్ని మొక్కలు మొలకలు రావ డం, కొన్ని పచ్చిగా, కొన్ని మొక్కలు ఎండిపోవడం జ రుగుతోందన్నారు. 70 నుం డి 80 శాతం పంట దెబ్బ తిందని, 56 మంది రైతులు ఈ వెరైటీ ని దాదాపు 400 ఎకరాల్లో వేయడం జరిగింద న్నారు. రైతుల పరిస్థితిని జి ల్లా ఇంచార్జ్ మంత్రికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి రై తులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రుయ్యాడిలోని గోడౌన్‌లను కూడా పరిశీలిం చి, అక్కడ మెరుగైన వసతు లు, రోడ్డు సౌకర్యం, కాంపౌం డ్ వాల్, సీసీ కెమెరాల ఏ ర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారు లను కోరారు. రైతులు ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా, ఈ సారి పత్తి కొను గోళ్లను అక్టోబర్ 12 నాడే ప్రారంభించేలా కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లామని, రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని ఆయన భరోసా ఇ చ్చారు. ఈ కార్యక్రమాల్లో ఏ ఎంసీ సభ్యులు మద్దెల పో శెట్టి, కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఏలుగు రాజన్న, వెంకట్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, సజ్జనపు కిషన్, రాకేష్ రెడ్డి, దేవన్న, ప్రవీణ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, నవీ న్ రావు , ఇందూరి దివాకర్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సాంబశివ్, చెన్నాలసా యి కిరణ్ (యూత్ కాంగ్రె స్), చిన్న రాజారెడ్డి, గోక శ్రీ నివాస్ రెడ్డి, నిమ్మల సుద ర్శన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రామ్ రెడ్డి, గోక రాజు, లక్ష్మన్న, కం చరి చారి, స్వామి, గంగాధ ర్ తదితర రైతులు పాల్గొ న్నారు.

# రైల్వే లైన్ మళ్లింపు పై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన

**బేల మండల కేంద్రంలో యు వజన కాంగ్రెస్ నాయకుల ని రసన**

**స్థానిక ఎంపీ,ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్ర భు త్వం 2009 లో పేద ప్రజల రవాణా సౌకర్యం నిమిత్తం మహారాష్ట్రలోని గడి చందు ర్, బేల, జైనథ్ మీదుగా నూ తన రైల్వే లైన్ ఏర్పాటుకు గెజిట్ విడుదల చేసిందని ఇ ప్పుడు దాని ప్రకారమే నూ తన రైల్వే లైన్ ఏర్పాటు చే యాలని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం బే ల మండల కేంద్రంలో రాస్తా రోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. యువజన కాంగ్రె స్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ ని రసన కార్యక్రమంలో మండ లంలోని కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎ త్తున తరలివచ్చి పా ల్గొన్నా రు. ఈ సందర్భంగా యువ జన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సా మ రూపేష్ రెడ్డి మాట్లాడు తూ ప్రస్తుతం కేంద్రంలోని బి జెపి ప్రభుత్వం బడావ్యాపా రస్తులకు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. నాడు 2009 లో అప్పటి కేంద్రంలోని కాం గ్రెస్ సర్కార్ పేద ప్రజలకు సులభమైన రవాణా సౌక ర్యం కల్పించాలని సదుద్దే శంతో మహారాష్ట్ర లోని గ డిచందుర్ నుంచి తెలం గా ణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో గలబేల, జైనథ్ మీ దుగా నూతన రైల్వేలైనుకు శ్రీకారం చుట్టి గెజిట్ విడుద ల చేసిందని అన్నారు. అ యితే అప్పటి గెజిట్ ప్రకా రం ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా మహారాష్ట్రలోని గడి చందూర్ లో ఆదాని, అంబానీల వ్యాపారాలను దృష్టిలో ఉంచుకొని పాత గె జిట్ ప్రకారంగా కొత్త గెజిట్ ప్రకారం మహారాష్ట్రలోని గ డిచందూర్ ముకుడుబంద్ ప్రాంతాల మీదుగా రైల్వే ఏ ర్పాటు చేసేందుకు కుట్ర ప న్నుతుందని ఆరోపించారు. ఇది సరైనది కాదని వెంటనే 2009లో అప్పటి కాంగ్రెస్ ప్ర భుత్వం విడుదల చేసిన గె జిట్ ప్రకారమే కొత్త రైల్వేలై న్ ఏర్పాటు కోసం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు కేంద్ర ప్ర భుత్వంపై ఒత్తిడి తీసుకు రా వాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆ రైల్వేలైన్ ఏ ర్పాటును అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉం టే రాస్తారోకో చేపట్టిన యు వజన కాంగ్రెస్ నాయకుల ను పోలీసులు చెదరగొట్టే ప్ర యత్నం చేశారు. దింతో నా యకులను పోలీసులు అరె స్టు చేసి పోలీస్ స్టేషన్ కు త రలించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షుడు రూప్ రావు, మాజీ జెడ్పిటిసి రాం దాస్, బేల మండల సర్పంచుల సం ఘం అధ్యక్షుడు అశోక్ పటే ల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్, బాది దంతా ల వినోద్, గులాబ్, అవినా ష్, జనార్ధన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గన్ శ్యామ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మేకలు జి తేందర్, ధైరావాన్, సుధం రె డ్డి, ఉప సర్పంచ్ లు, సురేం దర్, దివాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడే, విజయ్, విపిన్, వాబ్, సా యి, ఉషన్న, వినోద్, దయా కర్ పటేల్, సుధాకర్, నవనీ త్,తదితరులు ఉన్నారు.



## వైన్స్ భాగస్వాముల మధ్య తీవ్ర ఘర్షణ: కత్తితో దాడి!

లెక్కల వివాదమే కారణం

రాకేష్‌పై కత్తితో విరుచుకుపడ్డ హరీష్

సిరికొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**సిరికొండ, సెప్టెంబరు 30 ( ప్రజా జ్యోతి)**సిరికొండ మండల కేంద్రంలో మద్యం దుకాణం (వైన్స్) భాగస్వాముల (పార్ట్నర్ల) మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. వ్యాపార లెక్కల్లో తలెత్తిన విభేదాలు ఒకరిపై ఒకరు కత్తితో దాడి చేసుకునే వరకు దారితీశాయి.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిరికొండ మండల కేంద్రంలోని వైన్స్ వ్యాపారంలో భాగస్వాములుగా ఉన్న పతిసింగ్ తనయుడు హరీష్, అతని తోటి భాగస్వామి రాకేష్ మధ్య కొంతకాలంగా ఆర్థిక లావాదేవీలు, వ్యాపార లెక్కల విషయంలో వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో బుధవారం ఇద్దరి మధ్య మాటమాట పెరిగి తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. ఆవేశానికి లోనైన హరీష్ తన వద్ద ఉన్న కత్తితో రాకేష్‌పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో రాకేష్ తీవ్రంగా గాయపడ్డాడు. తనకు హరీష్ నుంచి ప్రాణహాని ఉందంటూ రాకేష్ ఇదివరకే సిరికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో ఈరోజు నేరుగా కత్తితో దాడికి పాల్పడటంతో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు హరీష్‌పై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నారు.

## పౌర హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

-సోనాల తహశీల్దార్ మల్లేష్




**సోనాల, సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి ):**సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడమే కాకుండా, పౌర హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని తహశీల్దార్ మల్లేష్ పిలుపునిచ్చారు. సోనాల మండల పరిధిలో నీ పార్డి( కె ) లో బుధవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ?ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... సమాజంలో కుల, మత, లింగ భేదాలు లేకుండా పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులను ప్రసాదించిందన్నారు. పౌర హక్కుల చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో మూఢనమ్మకాలు, వివక్షను పారద్రోలి సమసమాజ స్థాపనకు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో బాధితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా రెవెన్యూ, పోలీస్ శాఖలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని, పౌర హక్కుల ఉల్లంఘన జరిగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌహాన్ వినోద్ సింగ్ ఎస్ సి అట్రాసిటీ మెంబర్ భీమ్రావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

# గ్రామ కమిటీల ఎన్నిక



**సోనాల, సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలో గ్రామస్థాయి నందు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనైనది. సంఘటన్ శ్రీ జన్ అభియాన్ లో భాగంగా ఎఐసిసి. టి పి సి సి. మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోనాల మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడమైనది.సోనాల పట్టణ అధ్యక్షుడు కసిరే పోతన్న. కేంద్రీయ శివ, చింతల్ బోరి. రాథోడ్ సంతోష్. సాకేర. పరశురాం కోటా (కే ) సోలంకి ప్రకాష్ పార్డీ (కే) దేవ్ రావు పార్డీ ( బి) కళ్యాణ్ జె ( గన్ పూర్) పవర్ కృష్ణ (గుట్ట తాండ) సోలంకి చందర్ (గుర్రాల తండా) రాథోడ్ సురేష్ (దేవులా నాయక్ తండా) కుమ్మరం శంభు (మహాదుగూడ) రాయి సీడం జాకెష్. సోనాల మండలాధ్యక్షుడు గాజుల పోతన్న గ్రామ కమిటీలతో పాటు బూత్ కమిటీలను కూడా ఏర్పాటు చేయనైనది. గ్రామ కమిటీ అధ్యక్షులకు బాధ్యతలు అప్పగిస్తూ వారికి సన్మానం చేయడం అయినది. ఇట్టి కార్యక్రమంలో మండల పిఎసి మరియు ఏఎంసి డైరెక్టర్ జింగాల భోజన్న, ధరావత్ రమేష్, పిఎసి మెంబర్ స్పోక్స్ పర్సన్ జాదవ్ రామచంద్ర, స్పోర్ట్స్ పర్సన్ అమృత రావు, మండల ఉపాధ్యక్షుడు ఎస్.కె మహిముద్, కాకాజీ, ప్రధాన మండల్ ప్రధాన కార్యదర్శులు జి పవన్, బుర్కే రాందాస్, బాసెట్టి సుదర్శన్, లాలూ రాము , బీసీ సెల్ ప్రెసిడెంట్ కార్డర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మణికాని గణేష్ , బిజ్జూర్ గంగారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కొమురం బీం కాలనీ ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల శంకర్

ఆదివాసీ గిరిజనుల తో కలి సి గవర్నర్ కు వినతిపత్రం



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా మావల మండలం బట్టి సావర్గాం పట్టణంలోని కొమురం భీమ్ కాలనీ వాసులకు ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీచేయా లనీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కోరారు. ఈ మేరకు బుదవారం లోక్ భ వన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదివాసీ కుటుంబా లతో కలిసి వినతిపత్రం అం దజేశారు. కొమురం భీమ్ కాలనీ బట్టిసవర్గాం, మా వల మండలం)లో సుమారు 500 మంది ఆదివాసీ కు టుంబాలు 30 ఏళ్లుగా పట్టాలు లేక ఇబ్బందులు పడు తున్నారని, పట్టాలు లేకపో వడంతో సంక్షేమ పథకాలు, విద్యుత్, సురక్షిత తాగునీ రు వంటి మౌలిక సదు పా యాలు అందడం లేదని అన్నారు. ఈ సమస్యను అ సెంబ్లీలో ఎన్నోసార్లు ప్రస్తా వించినా ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.నెల రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే 2 వేల కుటుంబాలతో సెక్రటే రియట్ ముందు ధర్నా చే స్తాం అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు. సమ స్యను రాష్ట్ర ప్రభుత్వం దృ ష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని గవర్నర్ హా మీ ఇచ్చారు.

# విత్తన సహకార సంఘాల బలోపేతం కోసం రైతులకు శిక్షణ



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలా బాద్ లోగత మూడు రోజు లుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూ నివర్సిటీ, "నాబార్డ్ ఆర్థిక స హకారంతో తెలంగాణలో సుస్థిర వ్యవసాయం కొరకు విత్తన సహకార సంఘాల బలోపేతం" ప్రాజెక్ట్ లో భా గంగా ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీస్ బోథ్, ఇచ్చోడ, గుడిహత్నూర్ ల రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈనెల 26, 28, 30 తేదీల్లో కంది పంటలో విత్తనోత్పత్తి గురించి రైతు లకు శాస్త్రవేత్తలు తెలియ జేశారు. దీనిద్వారా మేలైన విత్తనాన్ని రైతులు తమ స్థా యిలోనే ఉత్పత్తి చేసుకొని మిగతా రైతులకు అందించ డం ద్వారా మార్కెట్లలో ల భించే కల్తీ విత్తనాల సాగు ను అరికట్టవచ్చు అని పే ర్కొన్నారు. నాణ్యమైన వి త్తనాలు రైతు సోదరు లంద రికీ తమ పొలాల్లోనే ఉత్ప త్తి చేసి అధిక లాభాలు పొం దే అవకాశం ఉందని తెలి పారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియ ర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా. ఎం. రామ గోపాల వర్మ, శా స్త్రవేత్తలు డా. మునిగెల ర ఘువీర్, డా. ఎం. సురేష్, డా. జి. ప్రవీణ్ కుమార్, డా. జి. అనిల్ కుమార్ లు మూ డు రోజుల శిక్షణ కార్యక్రమా ల్లో పాల్గొని రైతులకు శిక్షణ ఇచ్చారు.